# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 3. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 4. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 6. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 7. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 13. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 16. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 18. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 20. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 26. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **బంధం** | అర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడచిన బాట (విజ్ఞాన వ్యాసావళి) | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 7
సంచిక : 11
ఫిబ్రవరి : 2008

రచన
ఇంటింటిపత్రిక

183

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : అంపైరాంగ్   చిత్రకారుడు : భగవాన్...

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

అనగనగా ఒక మంచికథ 11
వొంటరితనం - గుడిపాటి వెంకట చలం
మైదానమూ - మనవరాలూ - ఎన్. గోపీకృష్ణ 16
అనువాద కథ :: కోడలు కాని కోడలు 30
- ఒరియా : బీణాపాణి మొహంతి
తెలుగు : ఉపద్రష్ట అనూరాధ
అనగనగా ఒక మంచికథ :: జ్ఞానోదయం 46
- డి. వెంకట్రామయ్య
కథాపీఠం కథ : తీర్పు - గోవిందు నరసింహారావు 48
కథాప్రహేళిక కథ :: మౌనమే నీ భాష 69
- సి. ఉమాదేవి
సుగాత్రి - పి.ఎస్. రావు 77
మధ్యేమార్గం - శ్రీవిరించి 82

## విశేష రచన

స్మరణే సుఖం - కామేశ్వర పావనరాం 80

## ప్రత్యేక రచన

గురజాడ డైరీలు - ఒక పరిశీలన
- జయంతి పాపారావు 74

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి
సాహితీ వైద్యం - వసుంధర 39
రచనాసమీక్ష 94

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి 20
మెలికల మరులు - ఎలక్ట్రాన్ 59
రాణీగారి కథలు - సలీం 88
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 95

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో....

అనగనగా ఒక మంచి కథ

**కొత్త ఇల్లు : పవని నిర్మల ప్రభావతి**

కథాపీఠం కథ

**లోలకం : వేమూరి వేంకటేశ్వరరావు**

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
**సంపాదకుడు**
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

## కొత్త చిరునామా

**25 ఫిబ్రవరి 2008న 'రచన' కార్యాలయం మా నూతన గృహానికి మార్చబడుతుంది.**




కొత్త చిరునామా :

**1-9-286/2/P**
**(రాంనగర్ గుండు దగ్గర)**
**విద్యానగర్**
**హైదరాబాద్ - 500 044**

**183**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



మీరు, మీరు నడిపే 'రచన' ఆంధ్ర దేశానికి తెలుగు వారందరికీ ఒక వరం.

– పద్మశ్రీ ఎస్.వి. రామారావు (చికాగో)

జనవరి, 2008 'రచన'లో పున:ప్రచురితమైన శ్రీయడ్లపాటి వేంకట సుబ్బారావు గారి 'సంతాపం' హృద్యంగా ఉండడమే కాదు! సుమారు నలభై సంవత్సరాల నాటి ఓ సంఘటన మళ్ళీ కళ్ళ ఎదుట సాక్షాత్కరింపజేసింది! మా గురుదేవులూ, మామయ్య గారూ అయిన శ్రీ మంత్రిప్రగడ శేషగిరిరావు గారు (టెక్కలి వాస్తవ్యులు) పెరట్లో నుయ్యి పక్కన స్నానం చేసి తడి పంచెను పిండుకుని ఆరవేయడానికి జాడించబోగా పంచె కొస ఒక కందిరీగకు తగిలి అది క్రింద పడి గిలగిలా కొట్టుకుని చనిపోయింది. ఆ సంఘటన ఆయనకి కలిగించిన మానసిక వ్యధకు ప్రత్యక్షసాక్షిని నేను! ఆయన ఎంతటి సున్నిత మనస్కులంటే వేడి గంజి తగిలి తూములో నున్న చీమలూ, ఇతర క్రిమి కీటకాలూ చనిపోతాయని తూము వద్ద గంజి వార్చేటప్పుడు (ఆయన వంట చేయవలసి వచ్చిన సందర్భాలలో) నాలుగు చెంబుల నీరు ముందుగా తూములో కుమ్మరించి మరీ గంజి వార్చేవారు.

పండిత కవులు కనుక శ్రీయడ్లపాటి వారు అద్భుతమైన పద్యాలతో తమ సంతాపాన్ని తెలియజేసారు! నేడు జరుగుతున్న మానవ బాంబుల ఘాతుకాలూ, మారణ హోమాలూ అటువంటి సున్నిత మనస్కుల ఆత్మల నెంతగా క్షోభపెడుతున్నాయో మరి!!

– ఎమ్మెస్వీ గంగరాజు (బరంపురం)

I liked Rani gari kathalu. They are written very nicely. A very sesitive subject is handled in a very nice manner. Congratulations to the writer.

– సత్యం మందపాటి (ఆస్టిన్, యుఎస్ఏ)

'సత్యదర్శనం' – పురుషోత్తంపై ఆయన పర్సనల్ అసిస్టెంట్ కేసు వేసిన వెంటనే ఆయన భార్యా, పిల్లలు అతన్ని బయటి వారిలాగా అనుమానించి, ఆయనపై భార్య విడాకుల కొరకు ప్రయత్నించడం, పిల్లలు ఆయనతో మాట్లాడకపోవడం చాలా ఘోరం. సుమారు 20 లేక 22 సంవత్సరాలు కాపురం చేసిన కట్టుకున్న భార్యే, ఎవరో ఆడది భర్తపై కేసు వేస్తే భర్తనే అనుమానించడం దారుణం. పిల్లలంటే అమెరికాలోనే పుట్టి పెరగడం వలన ఇటువంటి కేసులు చాలా చూసి వుండడం చేత తండ్రిపై అనుమానం కలుగవచ్చు, కాని ఇండియాలో పుట్టి పెరిగిన సుజాత భర్తనే అనుమానించడం క్షమించరాని నేరం. పురుషోత్తంకి కంపెనీ కూడా సపోర్టు చేయకుండా రాజీనామా కోరడం చాలా ఘోరం. ఇండియాలోని పురుషోత్తం స్నేహితుడు అతనికి ఫోను ద్వారా ధైర్యం చెప్పడం, ఆ తరువాత అమెరికా వెళ్ళి అతనికి అండగా ఉండడం చాలా అభినందించదగ్గ విషయం. కోర్టులో కేసు నెగ్గిన తరువాత సుజాత పురుషోత్తంతో రాజీపడాలనుకోవడం శోచనీయం. పురుషోత్తం ఎంత మానసిక క్షోభ అనుభవించి వుంటాడో అతను కేసు నెగ్గిన తరువాత తీసుకొన్న నిర్ణయం వల్ల వెల్లడవుతుంది. కట్టుకున్న భార్యా, పిల్లలతో మాట్లాడక పోవడం, భార్యపై విడాకుల కేసు వేసి భరణం సాధ్యమైనంత తక్కువ వచ్చే లాగా చేయమని చెప్పడం. ఆ తరువాత ఇండియా తిరిగి రావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆయన తీసుకున్న నిర్ణయం సరైందేనని భావిస్తున్నాము.

ఇటువంటి కథ వ్రాసిన రచయిత్రి. బి.యు.గీతగారికి, చక్కగా తెలుగులోనికి అనువాదం చేసిన రమేష్‌బాబుగారికి, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు.

చివరగా పజిలింగ్ పజిల్ ఆధారాలు మరియు కీ సొల్యూషన్ అక్షరాలు స్పష్టంగా కనిపించడం లేదు. కాస్త శ్రద్ధ తీసుకొని అక్షరాలు స్పష్టంగా కనిపించేలాగా చేయవలసిందిగా కోరుతున్నాము.

– కె.వి. ప్రసాద్ (టి.బి.డ్యాం, కర్నాటక)

"ఓ ముగ్గురు కథ" బావుంది. అనుమానపు భర్త, అసహాయపు భార్య. పాపం స్త్రీ?! జాలి, కరుణకు అర్థం తెలియని పురుషుడు (కొందరు).

తోటి స్త్రీగా జాలేసింది. కథ బావుంది. అనుమానపు పురుషులకు మంచి బుద్ధిని ప్రసాదించమని దేవుని వేడుకోవడం తప్ప ఏం చేయగలం???

"ఛాయా మల్లిక్‌గారి "మట్టి" చిన్న రచన ముద్దొస్తు ఎంత చక్కగా వ్రాసారో! ఇలాంటి రచనలు ఎంతో హాయిగా ఉంటాయి. కాని


ఉగాది సంచిక నుంచీ...

## పజిలింగ్ పజిల్



నిర్వహణ

డా॥ ఎన్. సురేంద్ర

## రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్య వసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళి కను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురిం చడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

నిండా 3 ఏళ్ళు లేని వెర్రికుంక పోవడం బాధనిపించింది.

"అమెరికామెడీ కబుర్లు" బావున్నాయి. కాస్తంత వ్యంగ్యం కలిపిన రచన ముఖ్య మంత్రులు – ముసిరే దోమలు బాగున్నాయి. శ్రీదేవి అందమైన,చక్కని నటి. వంగూరి చిట్టెన్‌రాజుగారికి ధన్యవాదలు.

– అల్లంరాజు లక్ష్మి, (థానే)

పుణ్యప్రవాదేవి ఒరియా భాషలో ఎన్నో రచనలు చేసి, పలు పురస్కారాలు పొందారు. ఈ మధ్యే నాకు పరిచయమైన ఆమెతో సంభాషిస్తూ వుంటే తన కథల సారం, చివరి ట్విస్టూ – ఇటువంటివి చెప్పారు. రచన – కౌముది అనువాద పోటీలకి ఆమె కథ ఒకటి పంపాలని, 'యశోద' ఎన్నుకున్నాను. ఆవిడ నాకు ఆ కథని బెంగాలీలో చెప్పారు. ఎలాగూ , నాకు ఆ భాషతో పరిచయం వున్న కారణంగా, కథకు తెలుగు సహజత్వం తీసుకు రావడం కాస్త సాధ్యమైంది. మూల కథలో ఏ మార్పులు చేయలేదు. బళ్ళారి నుంచి కె.వి.ప్రసాద్‌గారు సూచించిన విధంగా వేరేగా కథని ప్రెజెంట్ చేయడం అను వాదాల్లో వీలుకాదు. నేను చేర్చిన ఒకే ఒక వాక్యం, చివరిది. 'ఆ విధంగా పింటూ నిశాంత్‌కి దక్కాడు' అన్నది. ప్రసాద్‌గారు తిరిగి కథ చదివితే ఆయన ప్రస్తావించిన కొన్ని అంశాలకు సమాధానాలు కథలోనే లభిస్తాయి. 'ఇలా వుంటే బాగుంటుంది' అని కొన్ని చదివితే మనకనిపిస్తుంది. అప్పుడు చేయవలసింది, మన కథ మనం రాసేసు కోవడమే!

రేపల్లె నుంచి పి.రవిబాబుగారికి, కథలోని కీలకాంశం నచ్చి స్పందించి నందుకు నా కృతజ్ఞతలు.

వారణాసి నాగలక్ష్మిగారి 'వర్షిణి' కథకి కథాపీఠం పురస్కారం ఇవ్వడం ఎంతో సముచితం. ఈ మధ్య చదివిన చాలా కథల్లో ఈ కథది అగ్రస్థానం, నా వుద్దేశ్యంలో.

– సుగుణ (విశాఖపట్నం)

అభివందనం చేసి అభినందన తెలియ జేస్తున్నాను. 2006 సంవత్సరానికి ఉత్తమ 'పత్రికా రచన'కుగాను ధర్మనిధి పురస్కారం మీకు ప్రదానం చేయబడిందని ఇప్పుడే (ఆలస్యంగానే అనుకోండి) తెలిసింది. చాలా సంతోషం. పత్రికా వ్యాసంగంలో బహు ముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందిన మీకు ఈ పురస్కారం ప్రదానం చేయడం ఎంతో విశిష్టతను సంతరించుకుంది.

'పత్రికా రచన'లో మీరు చేపట్టని ప్రక్రియ లేదు. రచయితగా, సంపాదకునిగా, పత్రికా వ్యవస్థాపకునిగా, ముద్రాపకునిగా, ప్రచురణకర్తగా, నూతన రచయితల ప్రోత్సా హకునిగా, లబ్ధప్రతిష్ఠులైన రచయితల సన్మానకర్తగా మీ పాత్ర గణనీయం.

ఇవన్నీ ఒక ఎత్తు. పత్రికా సంపాద కత్వంలో మీరు తోటి రచయిత 'వసుంధర' గారితో మమేకమయి 'రచన' వెలువరిస్తున్న తీరు ఒక ఎత్తు. ఇది 'పత్రికా రచన'లోనే, నాకు తెలిసి, నభూతో, న భవిష్యతి అయిన ఒక సరికొత్త ఒరవడి.

అనైక మత్యానికి మారుపేరయిన తెలుగు వారిలో, గంజాయి వనంలో తులసి మొక్కల్లా, తిరుపతి వెంకట కవులు,వెంకట పార్వతీశ్వర కవులు, కాటూరి పింగళి కవులు, నాగిరెడ్డి – చక్రపాణి, ప్రకాశం పంతులు – తెన్నేటి, బాపు–ముళ్ళపూడి... వీళ్ళందరూ తప్ప బుట్టేరు!

అలా 'తప్ప బుట్టిన తులసి మొక్క' ఇప్పుడు మీరయినందుకు మరో మారు మీకు మనఃపూర్వక అభినందనలు.

నూతనసంవత్సర శుభాకాంక్షలతో...

– భాగవతుల రామారావు (చిత్తరంజన్)

❖

# మౌనమే నీ భాష

## కథా ప్రహేళిక



183

"ఇప్పట్లో ఈ ముసురు వదలదు. ఎక్కడి బట్టలు అక్కడే ఉన్నాయి. చిన్నాడి యూనిఫాం ఇస్త్రీ చేస్తే కాని లాభం లేదు. అయ్యో! వాడి సాక్స్ పూర్తిగా ముద్దయి పోయాయి. ఇలా అయితే ఎలా?" తడుస్తున్న మనవడి బట్టలను హడావిడిగా లాగేస్తూ అన్నాడు అనంతం.

"అబ్బబ్బ, ఏమవుతుంది మామయ్యా, కాస్త తడికే అంత హడావడి చేస్తారు". విసుక్కుంది కోడలు సుమ, మామయ్య అనంతాన్ని.

"లేదమ్మా, వాడికి జలుబు చేస్తుందేమోనని...." అంతవరకు హైరానా పడిన పెద్ద మనిషి తన కేకలకు సంజాయిషీ చెప్పుకుంటూ ఈజీ ఛైర్‌లో కూలబడ్డాడు. మనసులో విరిసిన నవ్వులు, మబ్బుల చాటు నుండి చంద్రుడు దాగకుండా బయటపడ్డట్టు అనంతం భార్య ముఖాన ప్రతిఫలిస్తూనే వున్నాయి.

"సువర్చలా! నువ్వు ఆ ముసిముసి నవ్వులు మానెయ్యి" చిరాగ్గా అన్నాడు అనంతం.

తనకెందుకన్నట్టు లేచి పెరటితోటలోకి వెళ్ళిపోయింది, సువర్చల నాలుగు రోజులప్పుడు నాటిన రోజా కటింగులకు నీళ్ళు పోయాలని.

కాసేపు అటు, ఇటు తచ్చాడి భార్య వెనకే తోటలోకి వెళ్ళాడు అనంతం.

"నువ్వు నీళ్ళు పోయడం దండగ"

కఠినంగా వినబడ్డ భర్త గొంతు విని ఎందుకన్నట్టు భృకుటి ముడివేసింది సువర్చల.

"ఆ కటింగులు అలానేనా నాటేది? కత్తిరించిన కొమ్మలు నాటేటప్పుడు మట్టి ముద్దో, పేడ ముద్దో మూస్తే గద! ఎండి వరుగులైన కొమ్మలు చిగురిస్తాయా?"

"పెట్టినా నిలవలేదు. ఎప్పుడో పడి పోయినట్లున్నాయి. మీరు చూసారా నాటేటప్పుడు? కోడలన్నట్లు విమర్శలు ఎక్కువే మీకు" సువర్చల విసుక్కుంది అలవాటుగా.

మారు మాట్లాడకుండా వెనక్కి మళ్ళాడు అనంతం.

అంతలో, "తాతయ్యా, నా క్రికెట్ బ్యాట్ చూసావా?" ఇల్లదిరేలా కేకలు వేస్తూ వెతుకుతున్నాడు పెద్ద మనవడు అజయ్.

"నాకేం తెలుసురా" అంటూనే "ఆ... అదిగో ఆ బల్ల క్రింద పెట్టాను చూడు – మరీ వసారాలో పారేసి వెళ్ళావుగా నిన్న!"

"అబ్బ! ఎక్కడ వుండేది అక్కడ వుండనియ్యవు తాతయ్యా. నీతో అన్నీ గోలే!" చిరుబురులాడుతూ, సుమ "పాలు తాగి వెళ్ళు" అని అంటున్నా వినిపించుకోకుండా క్రికెట్ బ్యాట్ పుచ్చుకుని పరుగెట్టాడు అజయ్.

"నేను వుంచనా, ఎక్కడవక్కడ! ఎక్కడ పడేసినవి అక్కడే వుండనివ్వమనేవో' మనవడు వెళ్ళిన వైనాన్ని వింతగా విశ్లేషించుకున్నాడు అనంతం.

'ఇక ఈ తరం ఇంతే' అనుకుంటూ కాసేపు ఏదైనా మంచి కార్యక్రమం చూద్దాం అని టి.వి. రిమోట్ నొక్కాడు అనంతం.

"ఏమిటీ సుత్తి తాతయ్యా, అవతల టామ్ అండ్ జెర్రీ అయిపోతుంది" రిమోట్ లాక్కున్నాడు చిన్న మనవడు విజయ్.

'అవి ఎప్పుడూ పరిగెడుతుంటాయి. వీడి కన్నులు వాటి వెంట పరిగెడుతున్నాయి' రిమోట్ విజయ్ కప్పచెప్పి దిక్కులు చూస్తూ కూర్చున్నాడు అనంతం.

కొడుక్కు హార్లిక్స్ పట్టుకొచ్చింది సుమ.

"నాకొద్దు మమ్మీ" గారాలు పోతున్నాడు విజయ్.

దిక్కులు చూస్తున్న మామయ్య వంక ఇబ్బందిగా చూసింది సుమ. అర్థమైనట్టు లేచి వెళ్ళాడు అనంతం. వాడు హార్లిక్స్ తాగితే తప్ప తన కడుపులో కాఫీ చుక్క పడదని అతనికి తెలుసు.

"తాగు నాన్నా, అవతల అన్నయ్య కూడా పాలు తాగకుండానే వెళ్ళాడు, మీ తాతయ్య చేసిన నిర్వాకానికి. బ్యాట్ వెతుక్కునేసరికే ఆలస్యమైందని కోపం" – ఓ వైపు బాధ పడుతూ మరోవైపు చిన్న కొడుకును బ్రతిమలాడుతోంది.

"ఆ... జెర్రీ నీళ్ళలో పడింది" అంటూ విజయ్ హార్లిక్స్ అందుకుని గటగటా తాగేసాడు ఆనందంగా.

"హమ్మయ్య" సుమ నిట్టూర్చి గ్లాసం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**సి. ఉమాదేవి**

**పాఠకవర్యులారా!**
**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

- 'కథాప్రహేళిక'లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజీలకు మించని విశ్లేషణలు పంపాలి.
- బహుమతి పొందిన రెండు విశ్లేషణలకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథా సంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

**ముగింపు తేది : 10 - 3 - 2008**

ప్రత్యేక రచన



# గురజాడ దినచర్యలు - ఒక పరిశీలన

దినచర్యలు ప్రధానంగా రెండు విధాలుగా వుంటాయి. ఏ రోజుకారోజు చేసిన పనులను క్లుప్తంగా రాయడం ఒకటోది. ఆ రోజు తరువాత రోజుల్లో చేయాల్సిన పనులను ముందుగా రాయడం రెండోది. దినచర్యలు ఆ విధంగా రెండు కాలాల మధ్య వారధిగా ఉంటాయి. అవి వాటిని రాసిన వ్యక్తి జీవన సరళిని తెలియజేస్తాయి. ఆ వ్యక్తికి ప్రణాళికా బద్ధత పట్ల, సమయ పాలన పట్ల వున్న నిబద్ధతనూ, క్రమబద్ధతనూ తెలియజేస్తాయి. ఆ దినచర్యలు మహాపురుషుల దినచర్యలైతే, అవి ఆనాటి సమాజ గమనాన్ని స్పృశిస్తాయి. సామాజిక జీవనం మీద వెలుగు జాడలు ప్రసరిస్తాయి. గురజాడ దినచర్యలు ఆయన వ్యక్తిత్వం మీద వెలుగు జాడలే కాకుండా, పలు సామాజిక అంశాల మీద వెలుగు జాడలు ప్రసరిస్తాయి. కళల మీద కాంతుల్ని వెదజల్లుతాయి.

గురజాడ 1895లో దినచర్యలు రాయడం మొదలు పెట్టారు. ఆయన నవంబరు, 30, 1915న తుదిశ్వాస విడిచారు. 20 సంవత్సరాలు పైబడి దినచర్యలు రాశారు. కొన్నాళ్ళు, అలాగే కొంత కాలపు దినచర్యలు దొరకలేదు. రాసి వుంటారనే అభిప్రాయం బలంగా వుంది. ఎందుకు లభ్యం కాలేదో తెలీదు. ఇతరులకు తెలీకూడని లేదా తెలుసుకోనవసరం లేని, అలాగే మహారాజులుం గారి కుటుంబ విషయాలూ వాటిల్లో వుండడం వల్ల లభ్యం కాలేదా అన్న విషయం కూడా తేలలేదు. పరిశోధనలు వెను వెంటనే జరగక పోవడం వల్ల ఎన్నో సామాజిక చారిత్రక అంశాలు కాలగర్భంలో కలిసిపోతాయి.

గురజాడ దినచర్యలు పూర్తిగా ఇంగ్లీషు భాషలోనే రాశారు. వాటిల్లో అరుదుగా కొన్ని తెలుగు పదాలనూ, వాక్యాలనూ రాశారు. దైనందిన డబ్బు ఖర్చుకి సంబంధించిన చిన్న చిన్న వివరాలే కాకుండా, ప్రపంచ గమనానికి సంబంధించిన పలు అంశాలు కూడా దినచర్యల్లో కనిపిస్తాయి.

దినచర్యల్లో కొందరు వ్యక్తుల గురించి పేర్కొన్నారు. వివరాలు తెలుసుకోలేం. కొన్ని సంఘటనలూ, వ్యాఖ్యానాలూ రాశారు. సందర్భం తెలీదు. తేదీలు రాశారు. స్థలం చెప్పలేదు. సందర్భం తెలీదు. ఆ విధంగా ఊహకు కూడా అందని పలు అంశాలు కనబడతాయి. దినచర్యలకున్న పరిమితులు మనకు తెలుసు. అవి సహజమైనవి. గురజాడ దినచర్యల్లోనూ ఆ పరిమితులు మనకు కనిపిస్తాయి. గురజాడ కన్యాశుల్కం, ఇతర రచనలూ చదివాక అవగాహన ఏర్పరచుకున్నాకే, గురజాడ దినచర్యలు చదవడం మంచిది. అప్పుడే వాటి మీద కొంత మేరకైనా అవగాహన వస్తుంది.

జయంతి పాపారావు

దినచర్యల్లోని అంశాలను ఈ దిగువ చెప్పిన అంశాల్లోకి వర్గీకరించాను.

సమాజం – భాష – సాహిత్యం – నాటకం – చదువు – చరిత్ర, శాసనాలు – పరిశోధనలు – కొందరి వ్యక్తుల మీద గురజాడ అభిప్రాయాలు – పత్రికలు – జీవన శైలి – శిల్పం – చిత్రలేఖనం వంటి సమాజానికి పనికొచ్చే కొద్ది అంశాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాను. అవసరమైన చోట ఆయన రాసింది యధాతథంగా చెప్పే ప్రయత్నం చేశాను. వక్రీకరణలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నాను.

**1. సమాజం :**

హిందువులకు, యూరోపియన్‌లకు మధ్య సాంఘిక సంబంధాలు అనే అంశం మీద సత్యనాథన్ ప్రసంగించారు. యూరోపియన్లకు మన పట్ల సానుభూతి లేదు. వారు మనల్ని అల్పంగా భావిస్తారు. మనలో ఐకమత్యత లేదు. ఆధిక్యతా భావం, దర్పం ఇంగ్లీషు వాళ్ళ లోపాలు. దేశీయులు వినమ్రులై ఉంటారు కాబట్టి ఇంగ్లీషు వాళ్ళని గౌరవించరు. ఇదీ సారాంశం. దీన్ని గురజాడ విశ్లేషించారు. మనం వాళ్ళ మీద ఆధారపడేవాళ్ళం. ప్రభుత్వ సేవకులం. భక్తులం. మనకు మన మధ్య ఒకే విధమైన ఆసక్తి ఉన్నట్టయితే, పరస్పర సహాయం, సాన్నిహిత్యం ఉంటుందని గురజాడ అభిప్రాయపడ్డారు. వాళ్ళ మీద ఆధారపడే పరిస్థితే లేకుండా పోవాలని గురజాడ మాటలు ధ్వనిస్తాయి. పాతకాలపు సాంఘిక లోపాలూ, మత విశ్వాసాలూ, ప్రజా జీవితంలో నిజాయితీని పెంపొందించవని మరోచోట అభిప్రాయపడ్డారు. మేధోవర్గంలో విద్యావంతులుగా వారిపై ఉండే స్థానిక ప్రభావం, పాశ్చాత్య జీవితం అలవర్చిన ప్రభావం మధ్య పొత్తు కుదరదన్నారు. ప్రజల ఐకమత్యానికి కులవ్యవస్థ అడ్డంకిగా లేదా? అని మరో చోట రాశారు.

**2. భాష :**

సంగీతం విషయంలో ఆంధ్రదేశం కంటే తమిళ దేశం ముందున్నప్పటికీ, ఇక్కడ పాడిన వాటిలో అధిక భాగం తెలుగులో

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# రాచకొండ రచనా పురస్కారం

రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గాన్ని అనుసరించి కథా రచనలు చేసిన, చేస్తూ ఉన్న రచయితలకి ప్రతియేటా పురస్కారంగా 5000 రూ॥; దారి, వసతి ఖర్చులకుగాను 1000 రూ॥ - వెరసి అక్షరాల 6000 రూ॥ ఇవ్వటానికిగాను ''*రాచకొండ రచనా పురస్కార సమితి*'' ఏర్పడింది. దీనికి అధ్యక్షులు కాళీపట్నం రామారావుగారు, కార్యదర్శి 'రచన' శాయిగారు, కోశాధికారి కవనశర్మగారు. ప్రతీ సంవత్సరం సాహితీ అభిమానులు సూచించిన పేర్లను పరిశీలించి పై ముగ్గురు పురస్కారం ఎవరికివ్వాలన్నది నిర్ణయిస్తూ వస్తున్నారు. ఇప్పటికి 1998లో భూషణం గారికి; 1999లో (శ్రీమతి) బీనాదేవిగారికి; 2000లో పతంజలిగారికి; 2001లో కేతు విశ్వనాథరెడ్డిగారికి; 2002లో డా॥ కేశవరెడ్డిగారికి; 2003లో వివినమూర్తిగారికి, 2004లో సొదుం జయరాంగారికి; 2005లో సింగమనేని నారాయణగారికి; 2006లో ''అర్నాద్''గారికి; 2007లో తుమ్మేటి రఘోత్తమరెడ్డిగారికి ఈ పురస్కారాలు ఇచ్చాం. 2008కి గానూ **'తాడిగిరి పోతరాజు'గారు** ఈ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. జూలై 2008లో హైదరాబాదులో జరిగే సభలో ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

అభిమానులిచ్చిన విరాళాల్లో ఖర్చులు పోనూ మిగిలిన సొమ్ము **FD**లలో వేస్తున్నాం. ఇప్పటికి 51,500 రూ॥ వేసాం. విశాఖపట్నం - ద్వారకా నగరంలో ఉన్న కెనరా బ్యాంక్‌లో **(SB A/c No 2183)** ''*రాచకొండ రచనా పురస్కారం*'' పేరిట **Account** ఉంది.

## తెలుగు కథాభిమానులకో విన్నపం

ఈ పురస్కార నిధి విషయంలో మీకు తోచిన సహాయం అందజేయమని అర్థిస్తున్నాం. చెక్కులు, డ్రాఫ్టులు ''**రాచకొండ రచనా పురస్కారం**'' పేరిట, ''విశాఖపట్నం''లో చెల్లింపబడే విధంగా, పంపమని కోర్తున్నాం.

మాలో ఎవరికైనా మీరు నేరుగా మీ విరాళం అందించవచ్చు


**కాళీపట్నం రామారావు**
విశాఖ బ్యాంక్
'ఏ' కాలనీ
శ్రీకాకుళం - 532 001

**వై. వి. ఎస్. ఆర్. ఎస్. తల్పశాయి**
1-9-286/3,
విద్యానగర్
హైదరాబాద్ - 500 044

**కవన శర్మ**
H.No. 53, 6th Main,
తాతానగర్, కొడిగె హళ్ళి,
సహకార్ నగర్ (పోస్ట్)
బెంగుళూరు - 560 092



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Graphics, 1-8-540/2I, Chikkadpally, Hyderabad - 500 020.

